క్లుప్తంగా

ఏఎన్ఎంకు ఉద్యోగ విరమణ సన్మానం



సంగెం : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ పరిధిలోని చింతపల్లి ఏఎన్ఎం మెర్సమ్మను ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్‌రావు అతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య శాఖలో పని చేసిన ఏఎన్ఎంలు, ఉద్యోగులు అభినంద నీయులని చెప్పారు. ప్రజలకు సేవలు అందించే అవకాశం వైద్య ఉద్యోగులు, ఏఎన్ఎంలు, సిబ్బందికి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మెర్సమ్మ వృద్ధులు, గర్భిణులు, బాలింతలకు ఎనలేని సేవలు అందించారని అభినందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, మాజీ ఎంపీపీ కళావతి, పల్లె దవాఖాన వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టాటా ఏస్ యూనియన్ అధ్యక్షుడిగా జితేందర్



నల్లబెల్లి : మండల కేంద్రంలో నవ చైతన్య టాటా ఏస్ యూనియన్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆల్ల జితేందర్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా కాతారబాజి బాబురావు, ప్రధాన కార్యదర్శులుగా కోల లింగయ్య, జక్కుల వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా జక్కుల వినయ్, ఆవునూరి భరత్, కార్యదర్శులుగా వక్కల కట్టయ్య, సంగెం సాంబయ్య, కోడూరి భాస్కర్, పల్లె సాయి, కోశాధికారిగా దుర్గాని రాజు ఎన్నికయ్యారు.

అనారోగ్యంతో యువ రైతు మృతి



మోతీలాల్ (ఫైల్)

రాయపర్తి : మండలంలోని సూర్యతండాకు చెందిన యువరైతు మూనావత్ మోతీలాల్ (34) కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. ఆయన కొద్ది రోజులుగా డయాలసిస్ చేయించుకుంటూ జీవనం సాగించాడు. ఆస్పత్రిలో చికిత్స చేయించేందుకు కుటుంబీకులు శుక్రవారం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. వ్యవసాయం చేసుకుంటూ కటిక పేదరికంలో కుటుంబాన్ని పోషించుకుంటున్న మోతీలాల్ మృతితో తండాలో విషాదం నెలకొంది. మోతీలాల్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మోతీలాల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

'ఎస్ఆర్ఆర్' అధినేత శ్రీనివాస్‌రెడ్డి ఔదార్యం



రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మామిడాల ప్రశాంత్ కొద్ది రోజులుగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వైద్యం కోసం ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.12 వేల సాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. తొలుత ప్రశాంత్‌ను శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు లేతాకుల మహేందర్‌రెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని నంబర్ వన్ కాలనీకి చెందిన ఎలందుల కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. అలాగే బీఆర్ఎస్ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి సైతం 50 కేజీల బియ్యం అందించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేశ్, ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు, నాయకులు నాయకులు జంగిలి సమ్మయ్య, నాని, సాదు నర్సింగరావు, పసునూరి యాకూబ్, నవీన్, సుదర్శన్, సాగర్, మధు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులున్నా.. వసతులు సున్నా

- సెల్ టార్చ్ వెలుతురులోనే పరీక్షలు
- జిల్లా ఆస్పత్రి దంత విభాగంలో దుస్థితి





సెల్‌ఫోన్ వెలుతురులో పరీక్షిస్తున్న వైద్యుడు, (ఇన్‌సెట్‌లో) మరమ్మతుకు గురైన విభాగంలోని కుర్చీ

నర్సంపేట రూరల్ : పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలోని దంత వైద్య విభాగంలో వైద్యులు ఉన్నా వసతులు లేని దుస్థితి నెలకొంది. సెల్ టార్చ్ వెలుగులోనే దంత సమస్యల పీడితులకు పరీక్ష చేస్తున్న దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో రోగులు ప్రయివేట్ ఆస్పత్రులనుఆశ్రయించక తప్పడం లేదు. పట్టణంలో 199లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) ఏర్పాటు చేశారు. దంత వైద్య పరీక్షల కోసం ప్రత్యేక గది ఏర్పాటు చేసి ప్రత్యేక కుర్చీ, తదితర వసతులు కల్పించారు. రెగ్యులర్ వైద్య నిపుణులను సైతం నియమించి బాధితులకు వైద్యం అందించారు. తదనంతరం జరిగిన సాధారణ బదిలీలతో దంత వైద్య నిపుణులు బదిలీ అయ్యారు. నాటి నుంచి దంత వైద్య విభాగం వైపు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చూసిన దాఖలాల్లేవు. తదనంతర కాలంలో కొంత కాలంపాటు కాంట్రాక్ట్ వైద్యులు నియమితులైనా చేసిందేమీ లేదన్న విమర్శలున్నాయి. రెగ్యులర్ వైద్యులు నియమితులయ్యే సరికి పరికరాలు చెడిపోయి మరమ్మతుకు గురయ్యాయి. ఇక జిల్లా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి మెడికల్ కళాశాల సైతం మంజూరవగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) నుంచి వైద్యులు భరత్, వైద్య కళాశాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వాతి, సీనియర్ రెసిడెంట్ వైద్యురాలుగా దివ్యశ్రీ నియమితులయ్యారు. ఇక ప్రతిరోజూ దంత సంబంధిత సమస్యలతో ఓపీకి సుమారు 20–30 మంది వరకు వస్తున్నారు. కాగా వైద్య పరీక్షలు చేసేందుకు అవసరమైన కుర్చీ సైతం సరైన రీతిలో లేదు. చెడిపోయి మరమ్మతుకు గురైంది. లైట్, దంతాలను శుభ్రం చేసే సమయంలో వినియోగించే కంప్రెషర్ వంటివి ఏవీ లేవు. దీంతో రోగులను చెడిపోయిన కుర్చీలోనే కూర్చోబెట్టి సెల్ టార్చ్ లైట్ల వెలుగులో పరీక్ష చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి దంత వైద్యశాలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు



వైద్యశిబిరంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్

- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్

ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్ తెలిపారు. మండలంలోని బుధరావుపేటలో ఆయుష్, పీహెచ్‌సీ, నర్సంపేట జిల్లా ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో గ్రామాల్లో, పట్టణాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేదలు వైద్యశిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గున్యా, వాంతులు, విరేచనాలు, తదితర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యం పొందాలని చెప్పారు. ప్రతీఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందుతోందని తెలిపారు. వైద్యశిబిరంలో 221 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ఇన్‌చార్జ్ పూనమ్ కుమారీ ఝా, అసోసియేట్ ప్రొఫెసర్ సుజాత, వైద్యులు అరుణ్‌కుమార్, రాజన్న, ఆఫ్రిన్ షానవాజ్, స్వాతి, వెంకటయాదవ్, మనోజ్ఞ, రాజునాయక్, విజయ్‌పాల్, సుభాన్ బాషా, విజయ్‌కుమార్, ఆయుష్ విభాగం జిల్లా ఇన్‌చార్జ్ మైదం రాజు, డాక్టర్ శ్రీలత, ఎడ్యుకేటర్ మార్త, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



వేంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

నర్సంపేట : పట్టణంలోని ద్వారకపేట ఆలయంలో శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని ప్రధాన అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు ఆధ్వర్యంలో శ్రీధరాచార్యులు శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 6 గంటలకు శ్రీ వేణుగోపాల స్వామి అభిషేకం, విశ్వక్సేన పూజ, కంకణ పూజ, స్వామి కల్యాణం, మహా తిరుమంజనం, సహస్ర నామార్చన, ప్రాబోధికము, మంగళాశాసనం, శాత్తుమురై, ప్రత్యేక అర్చలు నిర్వహించారు. లక్ష్మి సుహాసినీ పూజలో 108 మంది ముత్తైదువులు లక్ష్మిస్వరూపిణులుగా కూర్చోగా వేద పండితులు హోమం, శ్రీసూక్త పఠనం, శ్రీ లక్ష్మి సహస్ర నామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. అనంతరం వస్త్ర పుష్ప ఫలాలతో సత్కరించారు. అనంతరం వికాస తరంగిణి నర్సంపేట శాఖ బాధ్యులు శ్రీ లలిత శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంధం నరేందర్ గుప్త, సభ్యులు బూరుగు సాంబయ్య గౌడ్, నంద్యాల సురేశ్‌రెడ్డి, గాండ్లోజు భాస్కర్, పావని, వేణు, గోపగాని వెంకటేశ్వర్లు, తోట అశోక్, వరంగంటి ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



సంగెం : మండలంలోని కాట్రపల్లిలో అభయాంజనేయస్వామి, పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన ఘనంగా సాగుతోంది. శుక్రవారం నాడు జలాభిషేకం, మహిళలతో కుంకుమాభిషేకం నిర్వహించారు. ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో పురోహితులు కొడకండ్ల శ్రీనివాసాచార్యులు, శ్రీకాంత్ ఆచార్యులు ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని కనులపండువగా చేపట్టారు. నేటి (శనివారం) వరకు ప్రతిష్ఠాపన మహోత్సవం కొనసాగుతుందని సుందర సత్సంగ్ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సుందర సత్సంగ్ కమిటీ సభ్యుడు గోగుల రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ



నల్లబెల్లి : వివరాలు నమోదు చేస్తున్న ఏఓ రజిత

నల్లబెల్లి : రేషన్ కార్డు లేకపోయినా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అమలు చేసే దిశగా కృషి చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బన్న రజిత తెలిపారు. మండలంలో రైతుల నుంచి శుక్రవారం ఆమె దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. రేషన్ కార్డు లేక రుణమాఫీ కాని రైతులకు ఏఈఓలు ముందుగానే సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు. సదరు రైతుల నుంచి కుటుంబ ధృవీకరణ పత్రాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. సదరు పత్రంలో బ్యాంక్, ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల వివరాలు పొందుపరుస్తున్నట్లు తెలిపారు. ఏఈఓలతో గ్రామాలవారీగా లబ్ధిదారుల వివరాలు సేకరిస్తూ కుటుంబ సభ్యులతో సెల్ఫీ దిగి ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నట్లు వివరించారు. రైతులకు సందేహాలుంటే స్థానిక ఏఈఓను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చు.



ఖానాపురం : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఓ

దరఖాస్తులు అందించాలి

ఖానాపురం : రుణమాఫీ కాకుండా కుటుంబ సభ్యుల నిర్ధారణ కావాల్సి ఉందని ఆన్‌లైన్‌లో చూపిస్తున్న రైతులు అధికారులకు దరఖాస్తులను అందించాలని మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ కోరారు. మండలంలోని రంగాపురంలో పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీనివాస్ మాట్లాడారు. 31 మంది నుంచి దరఖాస్తులు తీసుకుని యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. దరఖాస్తులతోపాటు కుటుంబ సభ్యుల ఫొటోలు యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఖానాపురంలో నేడు (శనివారం) దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం

నర్సంపేట : ప్రజలు వ్యక్తిగత, పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కోరారు. పట్టణంలోని 1వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లోని రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను శుక్రవారం జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడారు. వార్డులో పేరుకుపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ప్రతిరోజూ ఒక్కో వీధిలో పిచ్చిమొక్కలు తొలగిస్తామని తెలిపారు.

3న ఆర్యవైశ్య మహాసభ జిల్లా కమిటీ ఎన్నిక

నల్లబెల్లి : సెప్టెంబర్ 3న ఆర్యవైశ్య మహాసభ జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ శివారులోని గొర్రెకుంట కీర్తినగర్‌లోని కన్యక పరమేశ్వరి ఆలయంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వంగేటి అశోక్‌కుమార్ పర్యవేక్షణలో ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న నామినేషన్ల స్వీకరణ, 2న పరిశీలన అనంతరం 3న ఎన్నికలు, కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారని వివరించారు. ఎన్నికల అధికారిగా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, పర్యవేక్షకులుగా గంప శ్రీనివాస్ వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హర్షం

గీసుకొండ : గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ మండపాల నిర్వాహకులు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యుత్ ఉచిత సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సకాలంలో దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి విద్యుత్ సదుపాయం కల్పిస్తారని చెప్పారు. సమావేశంలో నాయకులు కూసం రమేశ్, అకుల రుద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల ఉల్లంఘన చట్టరీత్యా నేరం



దుగ్గొండి : ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ, అధికారులు



ఖానాపురం : మాట్లాడుతున్న ఆర్ఐ సత్యనారాయణ



నెక్కొండ : మాట్లాడుతున్న ఆర్ఐ నరేందర్

దుగ్గొండి : పౌరహక్కుల పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని ఎంపీడీఓ లెక్కల అరుంధతి ఆకాంక్షించారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని మదిర మందపల్లిలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామస్తులు కుల, మతాలకు అతీంగా ఐక్యంగా ఉండి వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. దళితుల పట్ల వివక్ష సరికాదన్నారు. చట్టరీత్యా నేరమని చెప్పారు. ప్రజాస్వామిక దేశంలో అన్ని కులాల, మతాల ప్రజలకు సమాన హక్కులు ఉంటాయని తెలిపారు. ఎవరి హక్కుల కాలరాసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రవికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఏపీఓ శ్రీనివాస్, పశు వైద్యాధికారి శారద, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని చిలుకమ్మ నగర్‌లో నిర్వహించిన సభలో ఆర్ఐ సత్యనారాయణ మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులతోపాటు ఎస్సీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని చెప్పారు. గిరిజనులపైనా, ఎస్సీలపైనా అత్యాచారాలు, దాడుల నియంత్రణకు చొరవ తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, సుభద్ర, హెచ్‌డబ్ల్యూఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని రెడ్లవాడ శివారు మహబూబ్‌నాయక్ తండా పంచాయతీ పరిధిలో నిర్వహించిన సభలో ఆర్ఐ నరేందర్ మాట్లాడారు. అర్హులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సమాజంలోని ప్రతీఒక్కరూ హక్కులపై అవగాహన కలిగి ఉండడంతోపాటు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అంటరానితనం నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో గ్రామ ప్రత్యేక అధికారి రత్నమాల, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, పంచాయతీ కార్యదర్శి నాగార్జున, ఏఈఓ రాజీవ్ లోచన్, ఏఎన్ఎం నాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ సైదమ్మ, సీఆర్పీ దేవేందర్, మంజుల, కారోబార్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో బీజేపీ బలోపేతం



సమావేశంలో మాట్లాడుతున్న భూపాల్

వర్ధన్నపేట : సభ్యత్వ నమోదుతో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ వర్ధన్నపేట సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ శ్రీరాం భూపాల్ కోరారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రాయపురం సాంబయ్య అధ్యక్షతన శుక్రవారం చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒక్కో బూత్‌లో 200 మందిని సభ్యులుగా చేర్చి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని చెప్పారు. తద్వారా రానున్న స్థానిక సంస్థల, ఇతర ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు బాటలు వేయాలని తెలిపారు. క్రియాశీలకంగా పని చేసే నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జడ సతీశ్, అధికార ప్రతినిధి కుందూరు మహేందర్‌రెడ్డి, నాయకులు పంజా వెంకటేశ్వర్లు, పెద్దూరి రాజు, ఐత రవి, వెలమకంటి గిరి, మైస రాము, బూడిద రమేశ్, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణకు బాటలు



రిజిస్టర్లను పరిశీలిస్తున్న కల్నల్ రామదురై

నర్సంపేట రూరల్ : ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణకు బాటలు పడతాయని పదో బెటాలియన్ ఆఫీసర్ కల్నల్ రామదురై తెలిపారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌ను ఆయన శుక్రవారం సందర్శించారు. బెటాలియన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ట్రూప్ నెంబర్ 06ను పరిశీలించారు. ఎన్‌సీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, హాజరు పటిక, శిక్షణ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్‌సీసీ వల్ల విద్యార్థులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. ప్రాథమికంగా క్రమశిక్షణ అలవడడం ద్వారా బంగారు భవిష్యత్‌కు బాటలు పడతాయని తెలిపారు. ఎన్‌సీసీలో ర్యాంకుల ఆధారంగా భవిష్యత్‌లో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. తొలుత కల్నల్ రామదురైకి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్కూల్ ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ జనగణనతో 'ముదిరాజ్'లకు మేలు

- 'మెపా' వ్యవస్థాపక అధ్యక్షుడు దేవేందర్

పర్వతగిరి : ప్రభుత్వం బీసీ జనగణన చేపడితే ముదిరాజ్ కులస్తులకు మేలు జరుగుతుందని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ తెలిపారు. మండలంలోని అన్నారంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశానికి దేవేందర్ అతిథిగా హాజరై మాట్లాడారు. ముదిరాజ్ కులస్తులు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రిజర్వేషన్ అంశాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోపు పరిష్కరించి ముదిరాజ్ కులానికి న్యాయం చేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరుత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్, మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగని మహేశ్, నాయకులు చొప్పరి మహేందర్, నరబోయిన రమేశ్, కొండా సురేశ్, గొరబోయిన మహేందర్, సింగని వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి ప్రభుత్వ ప్రోత్సాహం



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి

రాయపర్తి : స్వయం ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మహ్మద్ సైఫ్ అలీ ఏర్పాటు చేసుకున్న ఇంజనీరింగ్ వెల్డింగ్ షాపును శుక్రవారం ఆమె అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. స్వయం ఉపాధి పొందుతూ ఇతరులకు ఉపాధి కల్పించేలా సైఫ్ సొంత వ్యాపారం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. నిరుద్యోగ యువత వ్యాపారం ఏర్పాటు చేసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మచ్చ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎద్దు మాంసం విక్రేతలపై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట : పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బర్లు, ఎద్దులను కోసి మాంసం విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీబీఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్మడి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని సాయిబాబా ఆలయ దారిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎద్దు మాంసం విక్రయిస్తున్నారని చెప్పారు. అయినా మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎద్దు, బర్ల మాంసం విక్రయిస్తుండడంతో ప్రజారోగ్యం దెబ్బతినే ప్రమాదం నెలకొంటోందని ఆందోళన వెలిబుచ్చారు. ఇకనైనా మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు స్పందించి బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట
ఎం. మురారి (S.R) : 9502950309 (నర్సంపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944